## కథానిక:




ఉత్తరాలు సరిగా అందటం లేదు. ఎవరో కుర్రవాళ్లు కవర్లు చింపి వేస్తున్నారు. 'పోస్టుమన్'నే ఏ క్లాసుకు ఆ క్లాసుకొచ్చి ఇవ్వమనండి. లేదా ఉత్తరాలు ప్యూన్ ద్వారా క్లాసుకు పంపండి." అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అయ్యవారికి నామీద కరుణ కలుగలేదు.

"ఇవాళ కూడా నాకు చేరవలసిన కవరు చింపబడే ఉంటుంద"నుకుంటూ కామన్ రూము పక్కనే ఉన్న కిటికీ దగ్గరకి పోతున్నాను.

అక్కడ ఎవరో కుర్రాడు కవరు పదిలంగా చించి చదువుతున్నాడు ఓ ఉత్తరం. అతని చేతిలో ఉన్న ఖాళీ కవరు మీద నా అడ్రసు ఉంది. ఊచిపుచ్చుకు దవడ మీద కొడదామన్నంత కోపం వచ్చింది. కాని ఏం లాభం? 'ఉఫ్' అంటే ఎగిరి ఊరంతా తిరిగిరాగల బలవంతుడ్ని. కాబట్టే కాస్త తగ్గి ఊరుకున్నాను.

కాని ఎంతకాలమిట్లా? ఇతరుల ఉత్తరాలు చూడటమంటే వీళ్లకింత ఉబలాటం ఎందుకో?

మెదలకుండా దగ్గరికెళ్లి మర్యాదగా అడిగాను. "ఆ ఉత్తరం నాదే ఇలా ఇవ్వండి." అని.

అతను నన్ను నఖశిఖపర్యంతం చూసి "నీదేనా?" అన్నట్టు ఎగతాళిగా నవ్వి ఉత్తరం ఇచ్చేసి వెళ్లిపోయాడు.

మళ్లా ఓ రోజు ఇలాగే జరిగింది... ఒక రోజేమిటి మళ్లా మళ్లా ఇలాగే జరుగుతోంది.., ఇంకా ఊరుకుంటే ఎప్పుడూ ఇలాగే జరుగుతుంది కూడా.

ఒకనాడు ఇలాగే జరగటం వల్ల వచ్చిన కోపం అణుచుకోలేక హెడ్మాస్టర్ దగ్గర కెళ్లి అడిగాను. ఆయన నే చెప్పేది సరిగా వినిపించుకోకుండానే "నాన్సెన్స్, క్లాసు క్లాసుకీ 'పోస్టుమన్' ఎందుకు తిరుగుతాడు? మీ అందరికీ ఉత్తరాలందించటమేనా 'ప్యూను' పని?" అంటూ బయటికి గెంటాడు.

ఏదైనా ఉపాయం చూడకపోతే ఇక లాభంలేదనుకొని ఆ రోజు ఆలోచన కుపక్రమించాను.

ఒకరోజు మామూలుకంటే కాస్త త్వరగా వెళ్ళాను స్కూలుకి. ఎప్పటి మాదిరిగానే ఆ కుర్రాడు కూడా ప్రత్యక్షమయ్యాడు ఉత్తరాల దగ్గరికి.

చాటంత ముఖం చేసుకొని, చారడేసి కళ్ళతో చదువుతున్నాడు నా అడ్రసు కొచ్చిన ఉత్తరాన్ని. అతనికి ఆనందం పట్టపగ్గాలు లేకుండా ఉన్నట్టుంది. ఇరవై అయిదుపళ్లూ శుభ్రంగా కనబడుతున్నాయి. సాధారణంగా పిల్లలికి ఇరవై నాలుగు పళ్లే ఉంటాయని నేను చదువుకున్నాను. కాని ఇతనికి ఒక పన్ను మీద ఇంకో పన్నుండటం వల్ల ఇరవై అయిదు పళ్లని వలసివచ్చింది—

ప్రతిసారీ ఉత్తరం చదివి మళ్ళీ కవరులో పెట్టేసే ఆ కుర్రవాడు ఈసారి ఉత్తరం మడిచి జేబులో పెట్టుకోబోతున్నాడు. ఇక మర్యాద దక్కదని నేను ముందుకెళ్లి చెయి చాచి ఆ ఉత్తరాన్ని యాచించాను.

ఆ కుర్రాడు నావంక మామూలుకన్న మరింత హేళనగా చూసి ఉత్తరం నాకిచ్చి వెళ్లిపోయాడు.

ఆ ఉత్తరంలో ఇలా ఉంది.

ప్రియప్రకాశ్‌కు,

"అహో! అనవద్యాంగా!" మీ వలపుల చిలక మీకై పలువరించగా ఆమె పలువలు వలనుండి వెలువడిన ఈ పలుకులు తలపున నిడుకొన వేడుచున్న,

మీ అనవద్యాంగియగు
ప్రేయసి ప్రమీల

రెండు రోజులు గడిచాయి. ఈ రెండు రోజులలోనూ నేను కనబడినప్పుడల్లా ఆ పిల్లవాడు నావంక వింతమృగాన్ని చూసినట్టు చూశాడు.

(14-వ పేజీ చూడుడు)

గ్యారంటీ చికిత్స
వీర్యవృద్ధి బలం కల్గించి, నపుంసకత్వం పోగొట్టుటకు 45 సం॥ల జగత్ప్రఖ్యాతి చెందిన సంస్థ.
డాక్టర్ రత్నం సన్స్
మలక్ [illegible] బిల్డింగ్స్, హైద్రాబాదు.

మాధు ఒక దీర్ఘనిశ్వాసం వదిలి, పహరా వాడితో "వెళ్ళండి, మాధు చేగొన్నపనీ, సంపూర్తయ్యిందని కబురుచేసిరాండయ్యా, శుభ లగ్నం కొస్త దాటిపోకూడదు, ఉస్."

పహరావాడు వెళ్లిపోయాడు. మాధుయిహా తనలోని భక్తి భావోద్రేకాన్ని అణచుకోలేక పోయాడు. పహరావాడు వెళ్ళిపోయాడు. అదే తడవుగా కళ్ళకు కట్టిన గంతను ఒక్కసారిగా ఒక్క విసురుతో విప్పితీసేశాడు... హాయిగొలిపే ఆ వెన్నెల దేవతా విగ్రహం ప్రసన్నవదనం మీద ఛాయలుగా పడుతూంటే ఆ మనమోహన దృశ్యాన్ని పరికించడానికి మాధుకు వున్న ఆ రెండుకళ్ళు చాల్లేదు!

తన్మయత్వంలో మరో లోకంలో దేవతాశక్తి పాదద్వయంముందు తనహృదయం కల్మషమెరుగని పసిపిల్లాడి హృదయం అర్పించుకున్నాడు. అదీ నిజమైన హృదయార్పణ! కళ్ళనించి ధారాపాతంగా నీళ్ళు ప్రవహిస్తూన్నాయి. ఆనందబాష్పాలు... దేవతాశక్తిమీద పరమపవిత్ర "ప్రేమ" మయ సద్భావఫలిత పరమానంద బాష్పాలు.

ఈ క్షణం జీవితంలో మరువరానిది. దీర్ఘకాలంగా సతమతమవుతున్న ఓ సద్భక్తునికి భక్తబాంధవుడు దర్శనభాగ్యాన్ని సమకూర్చేడు దీర్ఘకాలానికి.

ఆ తన్మయత్వం మహారాజు ఆలయం వైపు వేగిరంగా పరువులెత్తిరావటం ఎరగడు! కోపం మితిమీరింది. ఆజ్ఞధిక్కరణ! శాసనోల్లంఘన!!

రాజుగారి ఒడిలోని రత్నఖచిత ఖడ్గం ఒక్కసారి ఝుళిపించింది— చంద్రకాంతిలో జిగేలుమని మెఱుపుగా మెరిసింది. ఒకే ఒక్క వ్రేటు అంతే! మాధు శిరస్సు మొండెంనుండి వేరైపోయింది. వేడివేడి రుధిరం పొంగుతూ వొచ్చి నాల్గుదిశలకు చిమ్మింది.

ఇదే ఆ 'శుభపూజ' అంతిమ పరిణామం. మాధుఆయువుపట్టులోంచి పొంగిన ఆరక్తం దేవత చరణాలను అంటకపోలేదు. పాదద్వయాలనుకూడా ఎఱ్ఱగా మెరిసేట్లు చక్కగా కడిగాయి. అదే రుధిరపూజ!!

★

# ఉత్తరాలు

(11-వ పేజీ తరువాయి)

మూడో రోజు స్కూలుకి పెందరాళే వెళ్లాను. అప్పటికే ఆ కుర్రాడు వచ్చాడు. అతనూ అప్పుడే వచ్చాడు కాబోలు నా అడ్రసుగల కవరు కనబడినట్టుంది. చకచకా పోయి మహా ఆత్రంతో కవరు చింపాడు.

నే నతనికి కనబడకుండా పక్కనే ఉన్న గోడచాటున దాక్కున్నాను. అతను నన్ను గమనించలేదు.

కొంతసేపటికి ఆ ఉత్తరం అతను చదవటం పూర్తవగానే నే నక్కడికి కెళ్లాను. ఆ కుర్రాడు కవరుమీద ఉన్న పోస్టుముద్రని తీక్షణంగా చూస్తున్నాడు. అతని మొహం వాడి ఉంది.

నే వెళ్లటంతోటే అతను ఒక్కసారి నా మొహంలోకి చూసి తలదించుకున్నాడు. ఆక్షణంలో అతనికి నా మొహంలో ఏం కనబడ్డదో గాని అసలే వాడిపోయిన అతని ముఖం నల్లగా మాడి ఉండటం నేను గమనించాను.

అతను మెల్లగా లేచి నే నడగకుండానే ఉత్తరం నాచేతి కిచ్చి బరువుగా పెద్దపెద్ద అంగలు వేస్తూ వెళ్లి పోయాడు.

ఆ ఉత్తరంలో ఇలా ఉంది.

మిత్రునికి,

మీ క్షేమంకోరి ఈ ఉత్తరం రాస్తున్న నన్ను క్షమించ ప్రార్థన.

ఈమధ్య నాకొక లేఖ వచ్చింది. నేను ఈ సంవత్సరం పరీక్షలో కృతార్థుడ నవవలెనంటే దేవుని పేరు తల్చుకొని పన్నెండు కవర్లలో, పన్నెండుగురికి, పన్నెండు లేఖలు వ్రాయవలయునని నాకు చేరిన లేఖలో ఉన్నది. (పేరు తెలియజేయ కూడదు.)

ఇంకొక సంగతి. ఈ నా ఉత్తరం చదివిన వారు తలకొక పన్నెండు లేఖల చొప్పున పన్నెండుగురికి తమ పేర్లు తెలియపరచకుండా పన్నెండు కవర్లలో లేఖలు పంపవలయునని ఉన్నది.

అట్లు చేయనివారు పరీక్షలలో కృతార్థులవకపోవటమే గాక వారి జీవితమంతయు కష్టముల పాలయ్యెదరని నాకు చేరిన లేఖలో ఉన్నది.

ఇట్లు,
మీ మిత్రుడు

తర్వాత ఓ వారం రోజులకి నాకు మరో ఉత్తరం వచ్చింది. కాని ఆ ఉత్తరం చింపబడి ఉండలేదు. సాధారణంగా నా ఉత్తరాలు చించే కుర్రవాడు అక్కడే వరండాలో కూచుని ఉన్నాడు.

నేను ఉత్తరం తీసుకుని అతనిదగ్గర కెళ్లి నవ్వుతూ, "ఈ ఉత్తరంలో ఏముందో కాస్త చూసి చెప్పండి." అన్నాను.

అతను ముఖం చిట్లించుకుని "ఇప్పటికే రూపాయిన్నర చిలుంవొదిలింది చాలదూ?" అన్నాడు.

అప్పుడే కాదు తర్వాత మరెప్పుడన్నా సరే నేను కనబడినప్పుడల్లా ఆ కుర్రాడి ముఖం ముడుచుకు నేది.

అది మొదలు తర్వాత మరెప్పుడూ నా పేర ఒచ్చిన కవర్లు చింపబడి ఉండలేదు.

★


## రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్లవెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చుగ తెల్లబడితే 3-8-0 (మూడు ఒకసారి 9-0-0.) తలంతా తెల్లబడితే రు. 5-0-0 (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం. పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.

**Bharat Kalyan Aushadhalaya.**
Post Bag No 6725, Calcutta. (A P)


ఆస్పత్రి నర్సు:— మీరు ఆలస్యంగా వచ్చారు. సరిగ్గా మధ్యాహ్నం రెండు గంటలకి మీ భార్య కవలపిల్లల్ని కన్నది.

భర్త:— బతికిపోయాను. రెండు గంటలవేళ గనక ఇద్దరు పిల్లలతో సరిపోయింది. పన్నెండు గంట లప్పుడయితే......?